


రావలసిన ట్రైనింకా రాలేదు.

రాదనుకున్న వర్షం వస్తోంది !

ఆరిపోయిన దీపాలప్పుడే వెలిగాయి. కరెంటు లైట్ల చాటుకి చీకటి పారిపోయి మాటేసు క్కూర్చుంది. మళ్ళీ ఎప్పుడు వెలుగుని కబళి ద్దామా అన్నట్లు.

వర్షం తెరలు జనాన్ని వెనక్కి నెట్టు తున్నాయి.

నిమిషాలు నిట్టూర్పు లొదులుతున్నాయ్. దూరంనుండి చీమలా కనపడి చివరకు దెయ్యంలా రెండో ప్లాట్‌ఫారం మీదకు వచ్చిన ట్రైన్ జనాల్ని నోటిలో కుక్కుకుంటోంది. ఆయాసం తీర్చుకున్న ఆరో నిమిషానికి ఆకాశంలోకి ఓ కూతని విసిరేసి పరుగు పందెంలో పాల్గొన్న యువకునిలా ముందు నెమ్మదిగా కదిలి తరువాత వేగంగా పరిగె త్తింది రైలు.

రచయిత చినుకుల్ని సూదులతోను, రాళ్ళ తోను పోల్చటాని కనువుగా మోటగా పడు తోంది వర్షం !

చినుకుల పులకరింతలు, అమ్మాయిల పలకరింపులు అంటే నాకు సముద్రపొడ్డున కూర్చుని విరిగిపోబోతున్న కెరటాల మీదకు గులకరాళ్ళిసరడమంత ఇష్టం. మనసుల్లో స్పందనని, శరీరాల్లో చైతన్యాన్ని కలిగింప జేసే శక్తి వర్షానికి, వనితకే ఉన్నాయేమోనని నా అనుమానం !


'వరుణదేముడు, వాయుదేవుడు చేసే హంగామాకి, ఉద్భవించే చలికి చక్కని సమా ధానం 'తరుణి' తోడుండటమే'నని ప్రభాకర్ గాడి ఉవాచ.

అవును...

'ప్రభాకర్' అంటే జ్ఞాపకం వస్తోంది !

ఇపుడెక్కడున్నాడో ? ఎక్కడో ఉద్యోగం చేస్తున్నాడని చెప్పారు మిత్రులు. వాడెలా గైనా లక్కీఫెలో ! ఆడపిల్ల అందం వాడిలో కన్పిస్తుంటుంది. ఒక కారుమీద కాలేజికొచ్చి, వేగే కారుమీద ఇంటికెళ్ళగలిగేంత స్థోమత లేకపోయినప్పటికీ నలుగుర్ని కూడదీసి మిత్రు లుగా చేసుకుని కాలం వెళ్ళబుచ్చడానికి వెచ్చిం చగల సొమ్ము, సత్తా వాడికున్నాయి. వేసు కున్న టెరీకాట్ చొక్కా నలగకుండా, కాలర్ వాలకుండా, ఫాంట్‌కు మన్ను అంటకుండా తీసుకునే జాగ్రత్తలలో మగువల మనసుల్ని ఆకర్షించాలనే తపన కనపడుతుంది. అలాగని రోడ్‌రోమియోలా వీధినపడి అల్లరిపాలవు తాడని అనుకోకూడదు. చిక్కని ఆడపిల్లల మనస్తత్వాలని చక్కగా పరిశీలించి అర్థం చేసుకుంటాడు — అంతేగాని వ్యర్థప్రయ త్నాలు చెయ్యడు. వాడు విసిరిన వల ఎప్పుడూ విసిరివేయబడలేదని వినికిడి. ఇంచు మించు కాలేజీలోఉన్న సగం మంది సుంద రాంగులను లోబరచుకున్నాడని విద్యార్థు లందరూ చెప్పుకునేవారు.

నేను మొదట్లో ఆ మాటలు నమ్మేవాణ్ణి కాదు. వెధవ పచ్చబద్దాలు చెప్తున్నాడేమో నని అనుమానపడేవాణ్ణి. కాని ఒకసారి క్లాస్ మేట్ ఇందిర ఇంటినుండి సెకండ్‌షో సినిమా విడిచి పెట్టిన సమయానికి బయటకు




## రాలిన ముత్యాలు


.....శ్రీ సోమసుందర్.....


నింగి ఒంగి పుడమిని
ఒక ముద్దు పెట్టుకొనినచోట
కడలి చేతులెత్తి పిలిచి
వదిలి అదుముకొనిన చోట
నరుల హృదయ తోషజలధి
పరవశించి తరగలించు !

వస్తున్నాడు. అడిగితే ముందుగా తడబడి తరువాత చిరునవ్వు నవ్వి విషయం బయట పెట్టాడు. నేను ఆ విషయాన్నంత సీరియస్‌గా తీసుకోలేదుగాని ... కాలేజీ చివర్రోజున జరిగిన సంఘటన మాత్రం మరుపు రానిది. మదిలో మెదిలి కలవరపెడ్తోంది.

ఆ రోజు బాగా జ్ఞాపకం...

* * *

కాలేజీ బ్యూటీ కళ్ళముందు కదుల్తోంది.

ఎరుపురంగు చీరలో తెల్లని శరీరాన్ని ఇరికించుకుని వంపుల వయ్యారాన్ని విసురుతున్న నీలిమ హుషారుగా నడుస్తోంది. ఎప్పుడూ హుషార్‌గా ఉండే నీలిమ విష్ చేయడమే జీవితం ధన్యమైపోయినట్లుగా భావిస్తుంటారు కళాశాలలోని కాబోయే భావిపౌరులు! కొనదేరిన ముక్కు చూడముచ్చటగా నుండి విద్యార్థుల హృదయాలలో బాకులా పొడుస్తుంటుందని ప్రభాకరే ఎప్పుడో అన్నట్లు గుర్తు. విశాలమైన ఆ మెరిసే కళ్ళు, విల్లులా వంగిన ఆ నడుము ప్రత్యేకాకర్షణలు.

"రాజా"

ప్రభాకర్ గాడి పిలుపుతో చూపులు నీలిమ మీంచి తప్పించక తప్పలేదు. ఎన్నిసార్లు పిలిచాడోగాని కోపం వచ్చినట్లుంది — గట్టిగా అరిచాడు.

"ఏరా ప్రభా నీకు బుద్ధి లేద్రటా! ఏదో కుర్రాడు... కాలేజీ ఆఖ్రరోజున కక్కుర్తిపడుతుంటే డిస్టర్బ్ చేస్తావెందుకురా!" మోహన్ జోక్ చేశాడు.

"అన్యాయం రా బ్రదర్! నా నీలిమనలా చూడటం" ప్రభాగాడు ముభావంగా అన్నాడా మాటలు. వాడలా అనగానే నేను ఆశ్చర్యపడ్డాను. మిగిలిన నలుగురు మిత్రులూ కళ్ళు మిటకరించారు.

## నీడ

"ఏరోయ్! పొద్దుటే డోసు పుచ్చుకున్నావా? కొత్తగా మాట్లాడుతున్నావ్" ఆనంద్ సిగరెట్ పొగను రింగ్‌లొదల్డం మానేసి అడిగాడు.

అందరివంకా ఒక్కసారి చూశాడు ప్రభాకర్.

చిరునవ్వు నవ్వాడు. ఆ నవ్వు చువ్వలని కాల్చి కళ్ళల్లో పెట్టినట్లుంది.

"వెధవ నవ్వు నవ్వక విషయం చెప్పు" రెండేళ్ళ పరిచయాన్ని పురస్కరించుకుని అడిగాను.

"నన్నడుగుతావెందుకు విశ్వాన్నే అడుగు." విశ్వంవైపు తిరిగాడు వాడు.

"అబ్బే నాకేం తెలుసురా! రాత్రి ఒంటిగంట తరువాతనుకుంటాను నీలిమ రూమ్‌ నుండి వెలుపలికొస్తున్నాడు మనవాడు."

"ఆఁ!" అందరూ ఒకేసారన్నారు.

"అంతర్రాత్రి అక్కడ కెందుకెళ్ళావురా?" కిషోర్ విషయాన్నర్థం చేసుకోవటానికి ప్రయత్నిస్తున్నాడు.

అందరి బ్రెయిన్లలో అనుమానాల చెయిన్ల లింకెలు లంకెలు పడటంలేదు.

"అర్ధరాత్రి! 'అమ్మాయి' — అందులోనూ అందమైన అమ్మాయి — రూముకి 'మగవాడు' ఎందుకు వెడతాడురా!" అదే చిరునవ్వు.

"ఆహా! ఇంతమంది అమ్మాయిల్ని చూశానుగాని నీలిమిచ్చినంత ఆనందాన్ని ఎప్పుడూ పొందలేదు. రియల్లీ! అయామ్ ఏ లక్కీ ఫెలో! ఆహా! చెప్పలేననుకోండి. వెరీ స్వీట్ గర్ల్...మార్వెలెస్" సెకండియర్ పండబెట్టుకున్న ఇంగ్లీషు భాషా పరిజ్ఞానాన్ని ప్రయోగిస్తున్నాడు.

బెల్ కొట్టారు!

వాడు కదిలాడు. మేమూ కదలక తప్పలేదు నేను ఇంతకు ముందు వాడు చెప్పిన అమ్మాయిల వ్యవహారాల్ని నమ్మినప్పటికీ ఇది నమ్మలేక పోయాను.

'కిషోర్' పరీక్ష చెడగొట్టాడు.

కాలేజీ గ్రవుండ్ రంగు రంగులతో రద్దీగా వుంది.

మేం వాడు చెప్పింది నమ్మనట్లు అర్థం చేసుకున్నట్లున్నాడు ప్రభాకర్. బుజావు చేయడానికే అన్నట్లు అటువైపుగా వస్తున్న నీలిమని పలకరించాడు

"రాత్రి బాగా నిద్దర పట్టిందా?"

"ఫర్వాలేదు" నవ్విందామె.

తర్వాత కాస్సేపు మాట్లాడి వెళ్ళిపోయిందామె...

"చినబాబుగారూ బండొస్తోంది"

"ఆఁ" ముసలయ్య పిలుపుతో నా ఆలోచన్లకి ఆటంకం కలిగింది. విసుక్కున్నాను. పాతికేళ్ళు నిండకుండానే జీవన సమరంలో ఓడిపోయిన నిరుద్యోగి యువకునిలా నీరసంగా వచ్చి వాలింది రైలుస్టేషన్లోకి.

సూట్‌కేస్ పుచ్చుకుని వర్షం ఇనుప తెరలను ఛేదించుకుని వెడుతున్నాడు ముసలయ్య. వాడి వెనుకనే నేను. ఎక్కవలసిన కంపార్ట్‌మెంట్ చేరాక వాడి చేతిలో ఒక పచ్చనోటు పెట్టి కదులుతున్న ట్రైనెక్కాను. తను ముసలి వాడిని కాననే భావన ఇతరులకు కలగాలనే తపన నిటారుగా నడవాలనే వాడి ప్రయత్నంలో ప్రదర్శిత మవుతుంది. చలి వలన వణుకుతున్న ముసలయ్య తుప్పుపట్టి వంగిన మేకులా ఉంటాడు. మనిషి బాగా దూరమయ్యాడు.

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్‌సా
విరేపనముతో
చికిత్సను పొందండి
- శస్త్రచికిత్స
అవసరములేదు!



కేవలము ఒక్క
అవేదన్
ప్లస్

సుత్వరమైన, నిశ్చయమైన
నివారణ యిస్తుంది!
SQUIBB
SARABHAI CHEMICALS PRIVATE LIMITED
Shilpi-SC-6A/74 Tel.

# పీడ

లోపలికి చూశాను. ఎవరూ లేరు–నిరాశ చెందాను. భయం వేసింది. అణిచిపెట్టాను. ద్వారం దగ్గరికొచ్చాను. స్టేషన్ బాగా దూరమయింది.

లోపల వెలుగు చక్కగా ఉంది.

బయట చీకటి చిక్కగా ఉంది.

వర్షం అలా పడుతూనే ఉంది.

సూర్యుడు మీద ఉమ్మేయడానికి ప్రయత్నించే మనుషుల్లా గుడ్డిగా అక్కడక్కడా వెలుగుతున్న దీపాలు విడిచిన ఊరు దూరమైనట్లు తెలుపుతున్నాయ్,

బాత్‌రూమ్‌లో చప్పుడైంది.

"అమ్మయ్య! ఎవరో ఉన్నారు. గమ్యానికి ఒంటరిగా పోనక్కర్లేదు – తోడుంది." అనుకుని సంతుష్టి చెందాను.

ఆరు గంటల ప్రయాణాన్ని కూడా నూరేళ్ళ జీవితంతో పోల్చవచ్చునేమో ?

నవ్వొచ్చింది.

మనిషికి తోడుండాలి. తోడు లేకపోతే మనిషి జీవించలేడు. ఆఖరికి అడుక్కునేవాడికికూడా తోడుకావాలి. తోడులేని- కోరుకోని – మనిషిని వెతకటం కష్టమేమో? ఆ తోడు ఆడ? మగా?? అనేది ప్రశ్నార్థకం కాదనుకుంటాను.

బయట ఏమీ కనపడటంలేదు – చీకటి తప్ప. కదిలాను సీట్లో కూర్చున్నాను. రెండో మనిషి తాలూకూ సూట్‌కేస్ కనిపించింది. బాత్‌రూమ్‌లో ఉన్నది ఆడో, మగో తెలీలేదు. ఐదు నిమిషాలు ఓపిక పట్టడానికే నిర్ణయించుకున్నాను.

శబ్దం అయింది. తలుపు తెరుచుకుంది.

కళ్ళు మెరిశాయి! మనసు చలించింది.

యువతి! పరువంలోనున్న పడుచు.

సామాన్యుని జీవితంలా అస్తవ్యస్తంగా ఆమె వంటిమీద చీర! మగపురుగు వాసన తగిల్నట్లుంది. చక్కాలోపలి కెళ్ళిపోయింది.

ఫర్వాలేదు. అందమైన అమ్మాయి. ప్రయాణం చక్కగానే సాగుతుంది. ఆమె బయటికొచ్చింది. స్నానం తలార చేసినట్లుంది. పొడుగాటి కురులు. తెల్లటి చీర. తెల్లటి జాకెట్. దివినుండి నడిచి వచ్చిన దేవకన్యలా ఆమె నడిచి కిటికీ పక్కసీట్లో కూర్చుంది. నేను ఊహించుకున్నట్లే ఆమె నాముందు కూర్చోలేదు. ఆమెను పలకరించాలనుంది. పరిచయం పెంచుకోవాలనుంది. ఎలాగో తెలీలేదు.

నరాలు జివ్వుమన్నాయ్! ఆమె చేతులు తగిలాయేమో ననుకున్నాను. కాదు... గాలి! ఆమె కిటికీ అద్దం పైకి లేపింది. ఆమె బయటకు చూస్తోంది. ముంగురులు ముఖంపై నిలవటంలేదు.

"కాస్త అద్దం దించుతారా?

ఆమె మాట్లాడలేదు. నేనే వెళ్ళాను.

"సారీ!" అంటూ అద్దం దించేసింది.

"మీరు చదువుకున్నారా?" పిచ్చి ప్రశ్న.

"ఏం అలా అనిపించటం లేదా?" అడిగిందామె.

తెల్లమొహం వేశాను.

"అబ్బే వూరికినే అడిగాను."

నవ్వుకుంది. నాపేరు చెప్పి ఆమె పేరు అడిగాను. చెప్పింది 'కళావతి'. స్వీట్‌నేమ్!

"ప్రయాణం ఎంతవరకు?" చెప్పాను.

"నా కంటే ముందే దిగిపోతారన్న మాట" అంది. అంటే ఆమె ఇంకా దూరం వెళ్ళాలన్నమాట. ఇంకేం మాట్లాడాలో తోచలేదు.

"మీరు చాలా అందంగా ఉన్నారు" భయం వేసింది.

"ఎంత?" నవ్వు నాపుకుంటూ అడిగింది.

"కొరుక్కుతినాలనిపించేంత" ధైర్యం చేశాను.

నవ్వింది. బుగ్గమీదున్న పుట్టుమచ్చ నవ్వినప్పుడు పడిన సొట్టలో మాయమయింది. ఆ నవ్వు నన్ను పిచ్చివాణ్ని చేస్తోంది. వెలుగులో మెరుస్తున్న ఆమె శరీరం నా మనసును తన వైపుకు లాక్కుంటోంది. నాలో ఏదో మార్పు వస్తున్నట్లు గమనించాను. కోరిక పెగరేగుతోంది. నరాలు మెలితిరుగుతున్నాయి.

ఆమె కిటికీ అద్దంతీసి మళ్లీ మూసింది. గాలి చల్లగా తగిలింది. వర్షం ఇంకా తగ్గలేనట్లు అద్దంమీద నీటి బిందువులు కారుతున్నాయి.

ప్రభాకర్ మాటలు మదిలో మెదలుతున్నాయి.

"వరుణదేవుడు, వాయుదేవుడు చేసే హంగామాకి ఉద్భవించే చలికి చక్కని సమాధానం తరుణి తోడుండటమే!"

మొట్టమొదటి సారిగ శరీరం స్త్రీతోడు

(36 వ పేజీ చూడండి)

**40 సం॥ అనుభవం**

వరి బీజము బుడ్డలు బీజకుట్టు
మొదలగు వ్యాధులకు ఆపరేషన్
లేకుండా గ్యారంటిగా బాగుచేయబడును

వివరములకు

**రే అండ్ కో** రిజిష్టర్డు ఆసుపత్రి

గౌలిగూడ నయ బస్ డిపో ఎదుట,
బాలాజీలాడ్జింగ్ ప్రక్కన, హైద్రాబాద్-12.
ఆఫీస్‌ఫోన్: 42870, ఇంటిఫోన్: 38544



ఇంటివద్దనే నేర్చుకొని సంపాదించవచ్చును

ఫొటోగ్రఫీ (ఫిలిమ్ డెవలపింగ్, ప్రింటింగు, ఎన్‌లార్జిమెంటు, స్టుడియో పనులు) స్క్రీన్ ప్రింటింగు (ఇంటివద్దనే లభించు పరికరాలు సాంకేతిక విజ్ఞానములో చేతిలో ముద్రించగలిగిన) పోస్టల్ ట్యూషన్ ఇంగ్లీషు లేక తమిళము ప్రాస్పెక్టస్ కొరకు 40 పైసలు స్టాంపు పంపవలెను. స్క్రీన్ ప్రింటెడ్ మాడల్సు రు. 3–50 (వి.పి.పి. లేదు.)

**KALAIMATHI NILAYAM (A S.)**
**Nanjai Thalaiyur P.O.**
**639204-TAMILNADU**



**మీకు సంతానం లేదా?**



ఆపరేషన్ ఇతర వైద్య చికిత్సలచే నిరాశ చెందిన సోదరీమణు లనేకులు మా సలహాలచే సంతాన వంతులయి యిచ్చిన యోగ్యతా పత్రములు గలవు. స్త్రీ పురుష వంధ్యాదోష నివారణ నిపుణులు.

ఉచిత వివరములకు.

**శ్రీ నాగార్జున మూలిక కుటీరం**

రైల్వేస్టేషన్ వద్ద, రామాలయం వీధి,
తెనాలి – 2.


## నీడ

(18వ పేజీ తరువాయి)

కోరులోంది ఎన్నాళ్లనుండో దాగి ఉన్న ఉద్రేకం ఉవ్వెత్తున లేస్తోంది ఆమె ఒప్పుకుంటుందా? నా కోరికామెకెలా తెలపాలో అర్థంకాలేదు.

అకస్మాత్తుగా అడిగాను.

"నన్ను చూసి మీరు భయపడటం లేదూ?"

ఆమె నవ్వి నన్ను మరీ పిచ్చివాడ్ని చేసింది.

"ఉహూఁ! ఎందుకు భయం?"

"బయట వర్షం! లోపల నిండు యవ్వనంలో ఉన్న యువకుడు! అర్ధరాత్రి ఇంకెవ్వరూ తోడు లేరు- ఈ పరిస్థితులు మిమ్మల్ని భయపెట్టడం లేదూ!"

"లేదు" ధైర్యంగా చెప్పింది

"నేను మిమ్మల్ని బలవంతం చేస్తే" నా గుండెలు కొట్టుకున్నాయి. నాకు తెలుసు నేను పరిగెడుతున్న ఈ రైలునుండన్నా దూకగలనుగాని ఆ పని చేయలేను. 'గోపీచంద్' మాటలు జ్ఞాపకం వచ్చాయి.

ఆమె కాసేపు మాట్లాడలేదు. కాని ఏదో నిశ్చయానికొచ్చినట్లు ఆమె ముఖం చెప్తోంది

"అంతవరకు రానివ్వనుగా."

"అంటే?" అనుమానంగా అడిగాను.

ఆమె నవ్వింది. నేను పూర్తిగా పిచ్చివాడ్నయిపోయాను. ఆ నవ్వు ప్రపంచంలో ఒక్క మగాడే అర్థం చేసుకోగలడేమో? మళ్ళీ నవ్వింది. కవ్వించింది. నుంచొంది. చేయి అందించింది. వెలుగు పోయి చీకటి చేరింది. చీకటి ప్రాధాన్యత అప్పుడు తెలిసొచ్చింది. అంటిపెట్టుకున్న సిగ్గూ, చలి దూరమయ్యాయి. ఉడుకు రక్తం ఉరకలు వేసింది.

ప్రకృతి ధర్మం నిర్వర్తించడానికే పుట్టినట్లు. కంకణం కట్టుకున్న ధీరుల్లా సమరం సాగించాం. సృష్టికి జీవం పోశాం. సముద్రపు కెరటంలా ఉవ్వెత్తున లేచిన ఉద్రేకం అణిగింది. యుద్ధంలో గెలిచిన వీరుల్లా విజయ గర్వంతో విడిపోయాం! దూరమయిన చలి, సిగ్గు, వెలుగు దరిజేరాయి.

ఒక్కోసారి మనం ఊహించని సంఘటనలు జరుగుతుంటాయి. అవి మనకి వింత అనుభవాలు తెచ్చి పెడుతుంటాయి. ఆ అనుభవాల తాలూకూ ఆనందానుభూతి జీవితాంతం మరచిపోలేనిది అయి ఉంటుంది. ఆ సంఘటన జ్ఞప్తికొచ్చినప్పుడల్లా 'అరే అదెలా జరిగింది' అనుకుంటాం.

ఇపుడు నా పట్ల అదే జరిగింది.

నేను తప్పు చేశానేమో అనిపించింది.

ఒక వ్యక్తి తప్పు చేశాడంటే సంఘం అతన్ని వేలెత్తి చూపుతుంది కాని అతను ఎటువంటి పరిస్థితుల్లో ఆ తప్పు చేసి ఉంటాడో? అనే విషయాన్ని తెలుసుకోవటానికి ప్రయత్నించదది. అలా గమనించినపుడు అది తప్పక ఆ వ్యక్తిని క్షమించి తీరుతుంది.

'సంఘం' అంటే ఎవరు?... నేను... ఆమె ..మిగిలినవాళ్ళు.. అంటే సంఘంలో నేనొక భాగం. ఆ అధికారంతోనే నన్ను నేను విమర్శ చేసుకుంటే ఇప్పుడు జరిగిన తప్పుకి నే నెంత వరకు బాధ్యుణ్ణి? ఆమె ఒప్పుకోకపోతే నేనీ తప్పు చేసి ఉండేవాడిని కాదేమో?

ఆమె అంత తేలికగా నా కోరిక నెలా తీర్చిందో అర్థం కాని విషయమే అయ్యింది. ఎంత ఆలోచించినా ఆమె నా కోరిక పట్టాన అర్థం కాలేదు.

'ఒకవేళ వేశ్యేమో? ఛఛ...కాదు...అలా లేదు. మరి.. కాకపోతే...?' ఆలోచన సాగుతోంది. ఆమె ముఖంలో నాకు ఏ భావమూ కనపడటంలేదు

నా ఆలోచనల్ని పసిగట్టిందో ఏమోగాని—

"మీ కిదే మొదటి అనుభవమా?" అడిగింది.

"అంటే...మీరు...?!"

"అవును. నాకు భర్తున్నాడు. పెళ్ళయి పదినెలలు అయింది" అదేదో మామూలు విషయం అయినట్లు చెప్తోందామె.

పక్కలో వేయి మెగాటన్నుల బాంబులు పేలినట్లు అదిరిపడ్డాను.

"మీకు పెళ్లైందా? ముందే ఎందుకు చెప్పలేదు?"

"సెంటిమెంటల్ ఫూల్" అంది. పెళ్ళయిన వాళ్ళని కన్నెత్తి చూడకూడదనే మనస్తత్వం నాదని గుర్తుపట్టేసిందామె.

"పెళ్ళయితే ఎందుకు ఈ నీచానికి ఒడిగట్టినట్లు" అందులో నా భాగం కూడా ఉందని తెలుసు.

"ఏం పెళ్ళవ్వని వాళ్ళకే మైనా లైసెన్సుందా?"

"కాదు...గాని..."

"నాకు తెలుసు మీ భావం... నేను మీరనుకుంటున్నంత నీచురాల్ని కాదు ...! ఈ పది నెలల కాపురంలోను ఒక్కసారి కూడా నా భర్త స్పర్శ ఎరుగను."

"ఆఁ! అంటే...?" నా కంఠం అయోమయంగా ఉంది.

"ఏమీలేదు! నా గొడవ మీ కెందుకులెండి!" ఆమె ఏదో దాస్తున్నట్లు స్పష్టమవుతోంది. అది తెలుసుకుంటే ఆమె ఎందుకు నన్నంత తేలికగా ఇష్టపడిందో? అన్న ప్రశ్నకి సమాధానం దొరుకుతుంది. ఆమె దాస్తున్న విషయం తెలుసుకోవాలనే ఆత్రుత నాలో ఎక్కువైంది.

అడిగాను. చెప్పలేదు. రెట్టించాను. తన 'ఖర్మ' అంది. ఏడ్చింది. తర్వాత ఇలా చెప్పసాగింది.

'నేనొక పేదకొంపలో పుట్టి పెరిగిన దానిని. కట్నం ఇచ్చి నాకు పెళ్ళి చెయ్యలేక మా నాన్న ఆత్మహత్యకు పూనుకుంటే ఒక మహానుభావుడు—అఫ్‌కోర్స్ ఇపుడు నా పాలిట పిశాచం అనుకోండి—రక్షించి కారణం తెలుసుకుని, జాలిపడి మీ అమ్మాయికి పెళ్ళిచేసే బాధ్యత నాదన్నాడు. మా నాన్న పొంగిపోయాడు. వివరాలు కనుక్కుంటే ఆ మహానుభావుడి కొడుకునే నేను పెళ్ళి చేసుకోవాలని తెలిపాడు. ఫోటో చూపించాడు అందంగానే ఉన్నాడు. మంచి ఉద్యోగం చేస్తున్నాడు. ఫర్వాలేదనుకున్నాను. ఫర్వాలేదేమిటి నీ అదృష్టం పండిందన్నారు అందరూనూ. పెళ్ళైపోయింది. అప్పటివరకు గడిచినవి చెడ్డరోజులనుకున్నాను. కాని ముందు ముందువే దుర్దినాలనుకోలేదు. పెళ్ళైన తరువాత ఆయన నన్నొకసారి కూడా తాకలేదు. మొదటి మూడు రాత్రులు తాగివచ్చి మత్తుగా పడుకున్నారు. నాకు కారణం తెలీలేదు — ఆయన ప్రవర్తనకు. ఆయనకిష్టం లేకుండా ఈ పెళ్ళి జరిగిందేమో అనుకున్నాను — కాని ఆయన నాతో ఇష్టంగా మాట్లాడేవారు.

'పెళ్ళం'టే సంఘం వేలెత్తి చూపకుండా ఉండేందుకు స్త్రీ పురుషుల లైంగిక జీవనానికో లైసెన్సు! దానిలోనే ప్రేమ-అనుబంధం దాగివున్నాయి. భార్య భర్త నుండి ప్రేమనొక్కదానినే కాదు- శారీరక కలయికను కూడా! ఆయన సిగ్గుపడుతున్నారేమో అనుకున్నాను. భరించలేక సిగ్గువిడిచి నేనే అడిగాను. సమాధానం రాలేదు. ఆశ్చర్యం! ఆ రోజు నుండి ఆయన రాత్రిళ్ళు బాగా పొద్దుపోయాక వస్తూండేవారు. ప్రియురాలెవరన్నా ఉందేమోనని అనుమాన పడ్డాను. ఒకరోజున ఆయన ఆఫీసుకెళ్ళిన సమయంలో ఆయన పెట్టెలు వెదికాను. ఆశ్చర్యపోయాను. ఏడ్చాను. తల బాదుకున్నాను. అంతకన్నా ఇంకేం చేయగలను. అపుడే నా భర్త, మావగారూ ఎంత స్వార్థపరులో ఎంతటి రాక్షసులో అర్థమయ్యింది. వాళ్ళ పరువూ, హోదా కోసం నన్నూ-నా నిండు జీవితాన్ని ఎలా బలి చేశారో, ఎంత పని చేశారో తెలిసొచ్చింది..."

"ఆ పెట్టెలో ఏం దొరికింది?" కుతూహలంగా అడిగాను.

"కొన్ని ఉత్తరాలు, పాత డైరీలు! వాటిని బట్టి నాకు తెలిసిందేమిటంటే నా భర్తకు పన్నెండేళ్ళ వయసులో ఒక ప్రమాదం జరిగింది. ఆ ప్రమాదంలో ఆయన సంసారం చేసే అర్హతని పోగొట్టు కున్నారు- అంటే స్త్రీని సుఖ పెట్టలేరన్నమాట!"

## 'బేడీ' ప్రశంస!

బొంబాయిలో న్యూజిలాండు, భారత్ జట్ల మధ్య మొదటి క్రికెట్ టెస్ట్ జరుగుతున్నప్పుడు కిర్మాణీ, భారతజట్టు కాప్టన్ చివరగా బ్యాటింగ్ చేస్తున్నారు. కిర్మాణీ కుర్రాడు. మధ్య మధ్య మంచి బవుండరీలు కొట్టాడు. అతను బౌండరీకి బంతిని 'లాగించి' నప్పుడల్లా బేడీ, పరిగెత్తి అతని దగ్గరికి పోయి — 'బాగా చేశావురా! డింభకా' అన్నట్టు నెత్తిమీద వెంట్రుకలూడి పోయేలాగ, [ ఆప్యాయంగావే ] రాయడం మొదలు పెట్టాడుట! అసలు కిర్మాణీకి రోజూ జాగ్రత్తగా తల దువ్వుకుంటూండగానే బోలెడన్ని కేశ పుంజాలు రాలిపోతున్నాయట ... ఈ మ్యాచ్ అయ్యేసరికి మరి దువ్వుకోనక్కర లేనంతగా, వూడిపోతాయేమోనని లోపల లోపల బాధపడ్డాట్ట!

ఇంతకీ యీ "ప్రోత్సాహక దరువులు" మన జట్టు నాయకుడు బేడీ, పూర్వం ఆస్ట్రేలియా క్యాప్టన్ రిచీబినాడ్ దగ్గర చూసి కాపీ కొడుతున్నాడని పరిశీలకుల విశ్వాసం.

అదిరిపోయాను. నా మనసు చెదిరిపోయింది.

"మరయితే నిన్నెందుకు పెళ్లి చేసుకోవడం?"

ఏకవచనం వచ్చేసింది.

"అదే అసలు సంగతి! వాళ్లబ్బాయి విషయం ఎవరికీ తెలియకూడదు. పెళ్ళవలేదంటే అందరూ అనుమానపడ్తారు నేను పేదపిల్లను కనుక-నాకు ఎలాగూ పెళ్ళవ్వదని తెలిసిపోయింది కనుక— ఈ పెళ్లి జరిగిపోతే వాళ్ల పంచనే పడి ఉంటానని అనుకున్నారు. ఇలాగ చేశారు-డబ్బున్నదయితే ఎదురు తిరుగుతుందిగా!"

మనుషుల స్వార్థం ఇంత ఘోరంగా ఉంటుందా? నేను నమ్మలేకపోయాను. ఆమె ఇంకా ఏదో చెప్తోంది.

"... నేనూ మనిషినే! నాకూ కోరికలున్నాయి. వాంఛలు తీర్చుకోవడానికి తోడు దొరికాడనుకున్నాను అంతేగాని అతను వచ్చి మోసగాడని, నా జీవితాన్నిలా బుగ్గిపాలు చేస్తాడని అనుకున్నానా? లేదు! అనుకోలేదు. కాని జరిగింది నిజం! అందుకే కోరికల తాకిడికి తట్టుకోలేక ఎదురింటి యువకుడి సహాయం కోరాను. అందమైన అమ్మాయి వలచివస్తే ఏ మగాడు కాదంటాడు! ఒకసారి అతనూ నేను గదిలో నా భర్త చూశాడు. ఏమంటాడు. అవాక్కయ్యాడు. తర్వాత రెండు రోజులకి – అంటే యివాళ — టికట్ ఇచ్చి ఇంటికెళ్లి పొమ్మన్నాడు. అతని సంగతి ఎవ్వరితోనూ చెప్పవద్దని బ్రతిమాలాడు. 'పరువుగా బతుకుతున్నా' అన్నాడు. నాకు నవ్వాలో ఏడ్వాలో అర్థంకాలేదు అతనిమీద జాలి వేసింది. రైలెక్కాను. ఇదిగో ఈ రాత్రి మీ కోరిక తీర్చాను. నన్ను నేను సంతృప్తి పరచుకున్నాను..." నా ప్రశ్నకు సమాధానం దొరికింది.

"...నేను చేసింది తప్పంటారా?" గంభీరంగా అడిగింది.

ఏమంటాను. నోట మాటలేదు.

ఆఖరికి అన్నాను — "ఇటువంటి మనుషులుకూడా లోకంలో ఉంటారా?"

"ఏం అనుమానమా? మీ కంతగా అనుమానముంటే ఆ ప్రబుద్ధుడి ఫోటో ఉంది చూడండి" అంటూ గబగబా సూట్‌కేస్ తెరచి ఓ ఫోటో ఇచ్చింది. చూశాను —

## సామాన్యుని సణుగుడు

### ఎవరు మార్చగలరు?

సెన్సారు నిబంధనలు మార్చారు — సినిమాలన్నీ 'క్లాస్'గా వుంటాయి అన్నారు. "నీ వలపుల సంకెల బిగియగా, నా మగసిరి పులకించెను -హా!" లాంటి పాటలు వినపడుతునే వున్నాయి!

దాం దుంపతెగిరి అంత గాఢాలింగనం వుండటం మాట సరే, కాని ఆ పరిస్థితిలో యింత రాగతాళయుక్తంగా పాడటం, ఆ పాటకి ఎక్స్‌ప్రెషన్ యివ్వడం ఎలాగా? అని —

అదేదో "యిన్మంటి" డైస్కోపులోనే "సబ్‌సే బడా రుపైయ్యా" అంటూ భలే పాట వుంది... "అన్నింటికన్నా పెద్దది అనగా గొప్పది రూపాయి" అని దాని తాత్పర్యం.

సెన్సార్ నిబంధనలు మార్చండి. తెలుగు సినిమా కవులకి వరుసగా మహజర్లు అప్పీళ్ళు పెట్టండి.. లాభంలేదు. దేన్నైనా రూపాయిల్తో మెస్మరైజ్ చేయవచ్చును ...

"రూపాయికాసుకి దాసులు" కాని వారు లేరు యీ జగాన ... అంచేత మనలాంటి మూఢ చిత్తులు ఎన్నిరకాల గోలపెట్టినా, వలపుల సంకెల, మగసిరి, పాటలు ద్వంద్వార్థాల సన్నివేశాలూ, సెక్సుమార్కు కథలూ అవి వెండి తెరమీద నుంచి తప్పుకోవు...దాన్ని క్రిటిక్కుల సంఘం మార్చలేదు... మార్చలేదు సెన్సారు బోర్డు.

మరి ఎట్లా మారుస్తారూ? అంటారా? దాన్ని మార్చే అసలు నాథుడు వేరేవున్నాడు... అతడే, క్రింది తరగతి ప్రేక్షక మహాశయుడు... ఆ ప్రేక్షక మహాశయుడు తల్చుకుంటే; "డబ్బా"లు తిరగ్గొడితే... ప్రొడ్యూసర్ తల గిర్రున తిరిగి — జనం ఏంకావాలంటున్నారు? అంటూ దేశంమీద పడుతారు? జనం కోరేది యివ్వాలా? అంటే — ఒప్పుకున్నాం... యివ్వాలని.

కాని జనం ఏంకావాలంటే అది యిస్తామా? పాడైపోరూ. వాళ్ళు "స్త్రీ మానభంగాలు" కావాలంటారు. నలుగురు మగాళ్ళమధ్య దేవతా వస్త్రాలు కట్టుకున్న అందమైన అమ్మాయిల నృత్యాలు కావాలంటారు ... (అంటారా? అని) పురుషుడికి శ్రీకృష్ణ పరమాత్మలాంటి 'ఫ్రీడమ్' యివ్వాలని, ఆడదానికి రంభా, ఊర్వశీ, తిలోత్తమల మొత్తం పోజులు పెట్టి శృంగార చేష్టాయుత రస గుళికలు అనదగ్గ సన్నివేశాల కల్పన 'చెయ్' అంటారు ... చేసేయడమే ... తప్పుకదా! కాని అదివ్వకపోతే 'డబ్బాలు' తిరగ్గొట్టేస్తే ఏం చెయ్యాలి?

అంచేత నిర్మాత హృదయ పరివర్తనకి ఎన్ని మందులు మనం వేసినా, అవన్నీ 'పుట్టమీద కొట్టంగా,చచ్చునే భుజంగంబు?' అన్న చందాన పోతాయి! సో... ప్రేక్షకుడు మారితే... ఆ మహానుభావుడు కొంచెం ఎదిగితే... సినిమా నిర్మాతలు చచ్చినట్లు ఎదుగుతారు... సినిమా కవులు మంచి పాటలు రాస్తారు... ప్రేక్షకుల అభిరుచి మారితేగాని సినిమా రుచి మారదు — అది మారితేగాని యిది మారదు...

పాతాళభైరవి సినిమాలో మాంత్రికుడంటాడు "రే! డింగరీ! జనం కోరింది మనం శాయడమా! మనం చేసింది జనం సూడడమా?" అని... డింగరీగాడంటాడు వెంటనే, "జనం కోరింది మనం శాయడమే భేషు గురూ!" అని —అయితే అడగమన్నాడు "జై పాతాళభైరవిగాడు"... అడిగాడు భృత్యుడు "హి హి హి హి" అని వెకిలి నవ్వు

---

## నీడ

ఏదో నోట్సువంకతో పోయి 'విశ్వం' చూస్తూ ఉండగా బయటికొచ్చి ఉంటాడు. పరీక్షల సీజన్ కదా! ఎక్కువసేపు చదివిందేమో?... 'రాత్రి బాగా నిద్దర పట్టిందా?' అని అడిగాడు. అవును...అంతే! ...

అయితే ఎందుకలా చెప్పుకున్నాడు?...

ఎస్! సమాధానం దొరికింది.

తన కున్న లోటుని మిగిలిన వాళ్ళకి తెలియకుండా ఉండటానికి ఆడిన నాటకమన్న మాట అదంతాను! లేదనుకున్న దానిని ఉన్నదనుకుని ఏవేవో ఊహించుకుని అవి అబ్బాయిలందరూ నిజమని నమ్మేట్లు చేసి దానిని అందరూ 'జెల్సీ'గా చెప్పుకుంటుంటే చూసి ఆనందించే వాడన్న మాట!

బాపురే! బలే మనస్తత్వం!!

అదే చిరునవ్వు! కళ్ళు తిరిగాయి. లోకమంతా ఏకమై గిరగిరా తిరుగుతున్నట్లు అనిపించింది. రైలు కూలిపోతున్నట్లు, నా కాళ్లకింద భాగం అగాధాలకు దిగిపోతున్నట్లు అనిపించింది. ఆ ఫోటో...

"కాదు! కాదు!!" గట్టిగా అరిచాను.

"ఆఁ! ఇతను మీకు తెలుసా?" ఆశ్చర్యంగా అడిగింది.

సమాధానం చెప్పలేదు. ఫోటో తాలూకూ వివరాలడిగాను. చెప్పింది. ఫోటో మళ్ళీ చూశాను. అవును సందేహంలేదు—ఆ ప్రభాకరే వీడు!

నెమ్మదిగా చెప్పాను- వీడు నా 'ఫ్రెండ'ని నా బుర్ర తిరుగుతోంది. అంటే కాలేజీలో అమ్మాయిలందర్నీ వలలో వేసుకోవడం శుద్ధ అబద్ధమన్న మాట! నీలిమనికూడా!...

అవును అంతే అయ్యుంటుంది. ఆ రాత్రి ఆమెకు కాలేజీ విషయాలు- అతను ఎలా నాటక మాడిందీ ఇపుడు అర్థం అయిందాన్ని బట్టి వివరించాను. అంతలో ఏదో జ్ఞాపకం వచ్చింది. షాక్ తిన్నాను. గబగబా బాక్ పాకెట్ లోంచి డైరీ తీసాను.

డైరీలో ఫోటో! పూర్ ఫెలో!!

ఆమె చూసింది. "ఎవరు?" అడిగింది.

"కిషోర్!...ప్రభాకర్ వింత మనస్తత్వానికి బలైపోయిన ఒక విద్యార్థి! నాకు కావలసినవాడు! ఆత్మీయుడు. 'నీలిమ'ని ఒక కాలేజీ విద్యార్థిని ప్రేమించి ప్రభాకర్ చెప్పిన విషయాన్ని నమ్మి మతి పోగొట్టుకున్నాడు. ఇప్పుడు పిచ్చివాడు"

ఆమె ఆశ్చర్యపోయింది.

"ఇంకా ఎంతమంది జీవితాల్ని బలి తీసుకుంటాడో", ఇద్దరం ఒకేసారి గొణుక్కున్నాం.